# వయసుతో పనిలేదు యువతలోనూ పెరుగుతున్న గుండె జబ్బులు

## ఛాతినొప్పిని నిర్లక్ష్యం చేయవద్దు: కార్డియాలజిస్ట్ డా. ప్రణీత్ పోలమూరి




సూర్యాపేట, జూన్ 24: వుదయం ప్రతినిధిగుండెపోటు అనేది కేవలం వృద్ధులకు మాత్రమే వచ్చే సమస్య కాదని, ప్రస్తుత ఆధునిక జీవనశైలి కారణంగా యువతలో కూడా గుండె సంబంధిత వ్యాధులు ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్నాయని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రణీత్ పోలమూరి హెచ్చరించారు. అధిక రక్తపోటు (బీపీ), మధుమేహం, కొలెస్ట్రాల్, ధూమపానం వంటి సంప్రదాయ ప్రమాద కారకాలతో పాటు మానసిక ఒత్తిడి, ఊబకాయం, శారీరక శ్రమ లేకపోవడం వంటి ఆధునిక జీవనశైలి అలవాట్లు గుండె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని డాక్టర్ ప్రణీత్ తెలిపారు.

అధిక రక్తపోటును "సైలెంట్ కిల్లర్"గా అభివర్ణించిన డాక్టర్, చాలా మందికి తమకు బీపీ ఉన్న విషయం తెలియకపోవడం లేదా తెలిసినా చికిత్సను సక్రమంగా కొనసాగించకపోవడం వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఛాతినొప్పి గుండెపోటు కాకపోయినా, అలాంటి లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయడం ప్రాణాంతకమని హెచ్చరించారు. వెంటనే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించి జుజ+, 2ఐ జుఎష్ట్రశీ వంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలను నివారించాలంటే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్‌ను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని డాక్టర్ ప్రణీత్ సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పని వ్యాయామం చేయడం, యోగా, ధ్యానంతో ఒత్తిడిని నియంత్రించుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండడం, వైద్యుల సూచనల మేరకు మందులు వాడడం ద్వారా గుండె జబ్బులను చాలా వరకు నివారించవచ్చని తెలిపారు.

# రక్తదాతలంతా ప్రాణదాతలే..

## అదనపు కలెక్టర్ వెంకారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్, 24 (వుదయం ప్రతినిధి):రక్తదాతలంతా ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలేనని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ డివిజన్ చైర్మన్ ,వివేరా హోటల్స్ అధినేత సద్ది వెంకటరెడ్డి జన్మ దినాన్ని పురస్కరించుకొని బుధవారం వివేరా హోటల్స్ సిబ్బందిచే భువనగిరి బైపాస్ రోడ్డు లోని న్యూ వివేరా హోటల్ లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని వెంకారెడ్డి ప్రారంభించారు. నేటి యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఆపదలో ఉన్నవారికి,తల సేమియా రోగులకు సరిపడా రక్తాన్ని



అందించాలంటే రక్త దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. రెడ్ క్రాస్ డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఐదేళ్లుగా వివేర హోటల్స్ లో పని చేసే సిబ్బంది రక్తదానం చేయడం వారితో పాటు వివేరా హోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సద్ది రాఘవేందర్ రెడ్డి కూడా రక్తదానం చేయడం అభినందనీయమని వెంకా రెడ్డి అన్నారు.రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ రక్తాన్ని తయారు చేయించలేమని దాతల నుంచి సేకరించాల్సిందేనని, అందుకే రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. రక్తాన్ని సేకరించడంలో రెడ్ క్రాస్ జిల్లాలోనే ముందు ఉందని పేర్కొన్నారు.

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రక్తదాన శిబిరాన్ని



సందర్శించి రక్తదాతాలను అభినందించారు. సద్ది వెంకటరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయనను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ విద్యానగర్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఈ శిబిరంలో వివేరా హోటల్స్ సిబ్బంది 61 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, కోశాధికారి డి అంజయ్య ,జిల్లా డైరెక్టర్లు శేక్.హమీద్ పాశ ,కే ప్రభాకర్ రెడ్డి, పన్నాల శ్రీనివాసరెడ్డి, ఎస్ ఎన్ చారి,జంపాల అంజయ్య, ప్రతినిధులు రామ్ రెడ్డి,విజయ్, క్రిస్టోఫర్, చంద్రశేఖర్, ఎస్పీ ఉపేందర్, స్పందన,
లావణ్య,హనీఫ్,బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రెడ్ క్రాస్ డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డిని జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

## త్రివేణి జూనియర్ కళాశాలలో పోలీసుల అవగాహన సదస్సు

భద్రాచలం, జూన్ ,24(వుదయం ప్రతినిధి):యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముకలాంటివారని, అలాంటి యువత మాదక ద్రవ్యాల బారిన పడితే వ్యక్తిగత జీవితాలతో పాటు సమాజం కూడా నష్టపోతుందని భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ అన్నారు. భద్రాచలం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక చర్ల రోడ్డులోని త్రివేణి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచవ్యాప్తంగా ఒక సామాజిక సమస్యగా మారిందని, ముఖ్యంగా విద్యార్థులు మరియు యువతను లక్ష్యంగా చేసుకుని మాదక ద్రవ్యాల ముఠాలు తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నాయని తెలిపారు. సరదాగా మొదలయ్యే అలవాటు క్రమంగా వ్యసనంగా మారి జీవితాలను చీకటిలోకి నెట్టేస్తుందని హెచ్చరించారు. ఒకసారి మాదక ద్రవ్యాలకు బానిసైన వ్యక్తి తన ఆరోగ్యం, కుటుంబం, విద్య, ఉద్యోగ అవకాశాలు, సామాజిక గౌరవం అన్నింటినీ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం విద్యార్థులు సోషల్ మీడియా, సినిమాలు, స్నేహితుల ప్రభావం వల్ల తప్పుదారులు పట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకోవాలని ప్రోత్సహించినా, వాటిని ప్రయోగాత్మకంగా ఒకసారి ప్రయత్నించమన్నా వెంటనే తిరస్కరించాలని సూచించారు. క్షణిక ఆనందం కోసం తీసుకునే నిర్ణయం జీవితాంతం బాధకు కారణమవుతుందని చెప్పారు.మాదక ద్రవ్యాల వాడకం వల్ల శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం, కాలేయం మరియు మూత్రపిండాల సమస్యలు, మానసిక ఆందోళనలు, జ్ఞాపకశక్తి లోపం, నిద్రలేమి వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని వివరించారు. అంతేకాకుండా మాదక ద్రవ్యాల వ్యసనం వల్ల వ్యక్తిలో కోపం, నిరాశ, ఒంటరితనం



పెరిగి నేరప్రవర్తనకు కూడా దారితీసే అవకాశం ఉంటుందని చెప్పారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం వంటి చర్యలు చట్టరీత్యా తీవ్రమైన నేరాలని డీఎస్పీ వివరించారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టం కింద నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జైలుశిక్షలతో పాటు భారీ జరిమానాలు కూడా విధించే అవకాశం ఉందన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన కేసులు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు, విదేశీ విద్య, ఇతర అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు.

సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని, మాదక ద్రవ్యాల వంటి సామాజిక రుగ్మతలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధ్యాపకులు కూడా విద్యార్థులకు మంచి మార్గదర్శకులుగా ఉండి సరైన దిశలో నడిపించాలని అన్నారు.విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, తమ స్నేహితులను కూడా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కూడూరి సత్యనారాయణ, డైరెక్టర్ శ్రీమతి కూడూరి ప్రశాంతి, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, పట్టణ సీఐ నాగరాజు, ఎస్ఐ సతీష్, శ్రీమతి స్వప్న, శ్రీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి విద్యార్థి ఒక అవగాహన రాయబారిగా మారాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు.

# సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు సేవల సందడి

## – సమాజానికి ఆదర్శంగా నిలిచిన వాసవి క్లబ్ సారపాక గ్రేటర్, వాసవి వనిత సారపాక

సారపాక, జూన్ ,24(వుదయం ప్రతినిధి): సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావాలనే సంకల్పంతో వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ మరియు వాసవి వనిత సారపాక ఆధ్వర్యంలో "సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు" అనే వినూత్న సేవా కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఒకే రోజు వివిధ ప్రాంతాల్లో విద్య, పర్యావరణం, సామాజిక బాధ్యత, మానవతా సేవ, గోసేవ వంటి పలు రంగాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా క్లబ్ సభ్యులు సేవా భావనకు కొత్త నిర్వచనం ఇచ్చారు.ఉదయం ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం వరకు నిరంతరాయంగా కొనసాగింది. ప్రతి కార్యక్రమం సమాజంలోని ఒక అవసరాన్ని తీర్చే విధంగా ఉండడం విశేషం. సమాజ అభివృద్ధికి సేవా సంస్థలు ఎంతటి పాత్ర పోషించగలవో ఈ కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టమైంది.మొదటగా సారపాక మసీదు రోడ్డులోని జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల జరిగిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన మెరిట్ విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల



విజయమే దేశ భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ విద్య పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సత్కారం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలిచింది.అనంతరం అదే పాఠశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు రకాల నీడనిచ్చే మరియు పర్యావరణానికి ఉపయోగపడే మొక్కలను నాటి ఎటి సంరక్షణ కోసం ట్రీ గార్డులను ఏర్పాటు చేశారు. మొక్కలు నాటడం ద్వారా ప్రకృతికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యతను నిర్వర్తిస్తున్నామని క్లబ్ సభ్యులు తెలిపారు. పెరుగుతున్న కాలుష్యం, తగ్గిపోతున్న పచ్చదనం నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.పర్యావరణ కార్యక్రమం అనంతరం సారపాక ప్రధాన కూడలిలో ప్రజల భద్రత దృష్ట్యా అత్యవసర ఫోన్ నంబర్లతో కూడిన పోస్టర్లను ఏర్పాటు చేశారు. పోలీస్, అంబులెన్స్, అగ్నిమాపక శాఖ, అత్యవసర వైద్య సేవల నంబర్లను అందుబాటులో ఉంచడం ద్వారా ప్రమాద సమయాల్లో ప్రజలు వెంటనే స్పందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల ప్రాణరక్షణకు ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.మానవతా సేవలో భాగంగా భద్రాచలంలోని మానవసేవ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన క్లబ్ ప్రతినిధులు అక్కడి వృద్ధులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి అవసరాలను తెలుసుకున్నారు. వృద్ధులకు అవసరమైన ఫస్ట్ ఎయిడ్ కిట్‌ను అందజేశారు. వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు చిన్న సహాయం కూడా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కుటుంబాలకు దూరంగా జీవిస్తున్న వృద్ధులకు ప్రేమ, ఆదరణ, ఆప్యాయత ఎంతో అవసరమని, వారిని తరచూ పరామర్శించడం సమాజ బాధ్యత అని తెలిపారు.తదుపరి భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలోని గోశాలను సందర్శించి ఆవులకు దాణా అందజేశారు. భారతీయ సంస్కృతిలో గోమాతకు ఉన్న విశిష్ట స్థానం గురించి వివరించారు. జీవరాశు




ల పట్ల కరుణ, దయ, ప్రేమ చూపించడం కూడా మానవతా సేవలో భాగమేనని పేర్కొన్నారు. గోశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎఅ రాఅశ్రీజవతీలిఖజ+ఖీ కోర్తివాడ రాజేందర్, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్), మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు కేవలం ప్రచారానికి పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ చేపట్టిన కార్యక్రమాలు నిజమైన సేవా స్ఫూర్తికి నిదర్శనమని కొనియాడారు.ఆత్మీయ అతిథిగా హాజరైన ఎఅ ఖజ+ఖీ రేపాక రాజమనోహరరావు, రీజియన్ చైర్మన్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గానికి చేరువయ్యేలా రూపొందించిన ఈ కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. సేవా కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం సంతోషకరమని పేర్కొన్నారు.ఎఅ రాఅశ్రీజవతీలిఖజ+ఖీ బండారు కృష్ణయ్య, జోన్ చైర్మన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం క్లబ్ సభ్యులు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ఎఅ ఖీఋఎఅశ్రీఎలిఖజ+ఖీ భూమా వెంకటచంద్రశేఖర్, ఎఅ.ఖజ+ఖీ కేతేపల్లి ప్రవీణ్, ఎఅ.ఖజ+ఖీ రేపాక రాజ్యలక్ష్మి తదితరులు సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించి నిర్వాహకులను అభినందించారు.వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ అధ్యక్షుడు సూర్యప్రకాశ్ రావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు తమ సంస్థ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యదర్శి బచ్చు సతీష్, కోశాధికారి కంచర్ల గౌతం కుమార్ సేవా కార్యక్రమాల నిర్వహణలో సభ్యులందరి సహకారం విశేషమని అన్నారు.వాసవి వనిత సారపాక అధ్యక్షురాలు కొంజర్ల నిరోషా, కార్యదర్శి పాల్వాయి పావని మాట్లాడుతూ మహిళలు సామాజిక సేవలో ముందుండి పనిచేస్తే సమాజంలో మరింత మార్పు తీసుకురాగలమని పేర్కొన్నారు. మహిళా సభ్యులందరూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం గర్వకారణమని అన్నారు.

# టెక్నాలజీ'తో ట్రాఫిక్ కట్టడి

## కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా సిగ్నల్స్, సీసీటీవీలు ప్రారంభం

### ప్రజల రక్షణే ధ్యేయంగా.. ట్రాఫిక్ వ్యవస్థ ఆధునీకరణ



సూర్యాపేట, జూన్ 24: (వుదయం ప్రతినిధి)

రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీతో సతమతమవుతున్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా అత్యాధునిక ట్రాఫిక్ సిగ్నల్స్, ఆటోమేటిక్ సీసీటీవీ కెమెరాల వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. జిల్లా పోలీస్ శాఖ, మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థను మంగళవారం ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్, మున్సిపల్ చైర్‌పర్సన్ నివేదిత ప్రారంభించారు.

జిల్లా కేంద్రంలో అత్యంత రద్దీగా ఉండే బస్టాండ్ చౌరస్తా, ఖమ్మం క్రాస్ రోడ్ చౌరస్తాల వద్ద అత్యాధునిక సాంకేతికతతో కూడిన ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ముఖ్యమైన 9 కూడళ్లలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ గుర్తించే 20 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ ఫోటోలు, వీడియోలు నేరుగా జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ప్రధాన కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానమై ఉంటాయి.

"ప్రజల రక్షణ కోసమే అత్యాధునిక ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ, సీసీటీవీ కెమెరాల వ్యవస్థ ఏర్పాటు చేశాం. పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత శాస్త్రీయంగా నూతన సిగ్నలింగ్ వ్యవస్థను రూపొందించాం. సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కెమెరాల ద్వారా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలి. సూర్యాపేట పట్టణాన్ని సాంకేతికంగా అభివృద్ధి చేస్తూ, ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నాం" అని అన్నారు.ప్రజల రక్షణలో పోలీసు శాఖ అనుక్షణం కృషి చేస్తుంది. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలకు అడ్డుకట్ట పడుతుంది. ట్రాఫిక్ సిగ్నల్ పాటిస్తూ ప్రయాణం చేస్తే రోడ్డు ప్రమాదాలు జరగవు. హెల్మెట్ లేకుండా, రాంగ్ రూట్‌లో, రాష్ డ్రైవింగ్ చేస్తే వాహనాలను ఆపకుండానే నెంబర్ ప్లేట్ ఆధారంగా నేరుగా ఇ-చలానా విధిస్తాం. ఈ కెమెరాల నిఘా కేవలం ట్రాఫిక్ కోసమే కాదు, దొంగతనాలు, రౌడీషీటర్ల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి కూడా ఉపయోగపడుతుంది. ట్రాఫిక్ అవగాహన కోసం ప్రతి షిఫ్ట్ లో 8 మంది సిబ్బందిని, పర్యవేక్షణకు ఒక ఎస్సైని నియమించాం. భవిష్యత్తులో మరిన్ని కూడళ్లకు విస్తరిస్తాం" అని తెలిపారు. ఈ సీసీటీవీ కెమెరాల ఏర్పాటులో స్థానిక వండ్ల వ్యాపారులు తమ సామాజిక బాధ్యత (జూ=) కింద ఆర్థిక సహాయం అందించడం విశేషం. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ శ్రీవిద్య జ్యోతి కరుణాకర్, పట్టణ సీఐ వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై సాయిరాం, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్ పై అవేర్నెస్ ప్రోగ్రాం.



మధిర జూన్ 24, వుదయం ప్రతినిధి:మధిర మండలం దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించినారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ వారు మాట్లాడుతూ యువత డ్రగ్స్ రాకెట్ మత్తుకు అలవాటు పడకుండా మంచిగా చదువుకోవాలని మంచి ప్రయోజకులు కావాలని ఎవరైనా డ్రగ్స్ గ్రామంలోకి వచ్చినట్టు సమాచారం వస్తే నాకు గాని రూరల్ పోలీస్ స్టేషన్ నెంబర్, గాని సమాచారం ఇవ్వగలరు యువతకు మంచి భవిష్యత్తు ఉంది డ్రగ్స్ కి అలవాటు దూరంగా ఉండాలని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పీహెచ్సీ డాక్టర్ చెరుకూరి దివ్య శృతి పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# దరవేశిపురం రేణుక ఎల్లమ్మ కల్యాణోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్గొండ జూన్ 24, వుదయం ప్రతినిధి:నల్గొండ జిల్లా కనగల్ మండలం దరవేశిపురంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బుధవారం పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, కల్యాణోత్సవం సందర్భంగా ఆలయం నుంచి కల్యాణ మండపం వరకు మేళతాళాలతో ఊరేగింపుగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి--జమదగ్ని మహర్షి దివ్య కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని, జిల్లా, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా అమ్మవారు ఆశీర్వదించాలని ప్రార్థించారు.దరవేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో వేదరక్షిత, ఆలయ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఈవో నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

